# అవాంఛితం

ఆ సంఘటనగూర్చి విన్న దగ్గర్నుంచి రక్తంలో పోటు పుట్టినట్లయి నిలబడలేకపోతున్నాడు రవి. దిగులుగా వుంది.

బస్సు రాలేదు. ఏ సమయంలో ఏ బస్సుకు ఏ మవుతుందో గానీ, ఎదురుచూచేవాళ్లకు మాత్రం ఓర్పు సన్నగిల్లిపోతుంది. రావలసిన బస్సు చేబ్రోలులోవుందో, పొన్నూరులోనే ఆగి ఆగిపోయిందో! నారా కోడూరు స్టాండ్‌లో నానా అవస్థ పడుతున్నాడు. ప్రతి అరగంటకీ గుంటూరుపోయే బస్సుండాలి, గంటయినా బస్సు రాలేదు, మరి, రవికి నిలబడే ఓపిక తగ్గి పోతూవుంది. ఎండినెర్రెలు పడిపోయిన చెరువుగట్టుమీదుగా వుంది గుంటూరుపోయే రోడ్డు. ఉదయం పొలంపోయిన రెండెడ్ల బళ్లు పొలాల్లో ఎరువుతోలి వస్తున్నాయి వూళ్లోకి.

మధ్యాహ్నం ఒంటిగంట. ఎండకాలం. సూర్యుడు నడి నెత్తిమీద నిప్పులు క్రుమ్మరిస్తున్నాడు. వడిగాలి తోలుతూ వుంది. ఊళ్లో పురుగు మెదలటంలేదు. కానీ బస్సుకోసం చూస్తున్నవాళ్లు చెట్టుక్రింద నిలబడక తప్పలేదు.

బస్సుకోసం చూచిచూచి విసుగుపుట్టింది. నుదిటి చెమట తుడుచుకొన్నాడు రవి. అయితే వడగాలి లేకపోతే ఉమ్మద చొక్కా తడిసిపోయింది. టర్లిన్ షర్టుతో ఉన్న ఇబ్బందే ఇది. చెమట ఇంకిపోదు. ఆరిపోదు. గాలి తోలదు. మహా కటువుగా వుంది.

అక్కడున్నంతసేపట్లో కాల్చేసిన సిగరెట్ల సంఖ్య గుర్తులేదు. పాకెట్టు కాళీ అయింది. కొందామనుకొని, రోడ్డుప్రక్కనే చెట్టుక్రింద వున్న బడ్డీ దగ్గరకు పోయి చూస్తే కొట్టులో కూర్చున్న మనిషి, చెమటలు కక్కుతూ గురక పెడుతున్నాడు. నిద్ర లేపితే మండిపడతాడేమోనన్న భయంతో తటపటాయించి చివరకు ఎలాగో పిలిస్తే ఉలిక్కిపడిలేచి బాచి పట్టు వేసు కూర్చొని 'ఏంది' అన్నాడు.

'ఒక బర్కిలీ పాకెట్టు' పర్సులోంచి చిల్లర తీస్తున్నాడు రవి.

'ఏంది?'

రవి మళ్లీ చెప్పాడు.

'లేవు!' కాళ్లు బారచాపి మళ్లీ నిద్ర కుపక్రమిస్తున్నాడు.

'ఏం సిగరెట్టున్నాయి?'

మూసిన కళ్లు తెరిచి, ఎగాదిగా చూస్తూ 'చార్మినార్' అనేసి ఆవులించాడు.

'ఒక పాకెట్టివ్వండి'

పాకెట్టిచ్చి, చిల్లర తీసుకొని, గల్లాలో వేసుకొని కళ్లు మూసుకొన్నాడు. రవి సిగరెట్టు ముట్టించుకొనేసరికి నిద్ర పోయాడు. అక్కణ్ణుంచి బయలుదేరుతుంటే రవికి బస్సు వచ్చినంత గాఢవగా గురక వినిపించింది.

బస్సు రాలేదు. చికాకుగావుంది. ఎవరి నోటివెంట విన్నా ఆ సంఘటనే! అందరూ చిలవలు పలవలుగా ఆ సంగతే చెప్పుకొంటున్నారు. చిరాకు పుడుతూవుంది.

రవిది వేజండ్ల. ఎం.ఏ. చదువుకున్నాడు. పెళ్లి కాలేదు. చాల సంబంధాలు వస్తున్నాయి. గుంటూరు మెడికల్ కాలేజీలో

ఫైనల్ ఇయర్ చదువుతున్న వసంతను ఆమెకు తెలియకుండా చూచి, ఒక అభిప్రాయం ఏర్పరుచుకోవటానికి వెళు తున్నాడు.

మిత్రుణ్ణి తెనాలి బస్సు ఎక్కించి, గుంటూరు బస్సులోనే పోయేందుకు ఆగాడు. 'ఆ పిల్లవాడు—పాపం—ఏం చదువు కున్నాడో' బాధ పడ్డాడు ఒక రైతు. చెరువు గట్టుమీద చెట్టు చుట్టూ వున్న అందర్నీ చూస్తూ చుట్ట మసి రాలుపుతూ.

'పాపం దురదృష్టవంతుడు, స్కూల్ ఫైనలో ఏమో చదువు కొన్నాడట.' రెండో రైతు చెప్పాడు. వాళ్ళిద్దరూ, అక్క డున్న అందరూ గుంటూరు బస్సుకోసమే ఎదురు చూస్తు న్నారు.

ఆ సంఘటనకు సంబంధించి ఏ విషయమూ వినకూడదను కొన్నా వినిపిస్తుంటే అనాసక్తంగా వింటున్నాడు రవి.

'ఏం చదువుకొన్నవాడు కాదని ఎవరో అన్నారే.'

'ఆ చదువుకొన్నా, చదువుకోకపోయినా ఏంలే. వాడి కది రాసిపెట్టి వుంది.' రెండో రైతు నిట్టూర్చాడు.

అక్కడున్నవారందరూ ఆ సంఘటనగూర్చి విన్నారు. ఎవరికెవరూ క్రొత్తగా చెప్ప నవసరంలేదు. వాళ్ల మాటల్లో ఏమీలేదు. ఊసుపోక సానుభూతి! 'రాముడు చేసిన పని మాత్ర దర్జాగావుంది. గొప్పపని.' చుట్టకొన నములుతూ చెప్పి కొస కొరికి ఉమ్మివేశాడు, రైతు.

'వాడి బతుకు— నాటికొక మంచి పని ఏడిశాడులే. అయినా ఇంతటితో ఏమయింది. ఇకముందు వాడి బతుకు

కుక్కలుకూడా పడవు. జైల్లో వుండదూ వాడి సొగసు' రెండో రైతు చాల తేలికగా మాట్లాడాడు.

రాముడు చేసింది, తర్వాత ఏమైనా, మంచిపనే! అందులో అణుమాత్రం సంశయంలేదు. కానీ అతని భవిష్యత్తు ఏమవుతుందో తెలియదు.

రాముణ్ణి గురించి అందరూ బాగా చెప్పుకొంటూంటే హేళనగా మాట్లాడిందీ రైతు మాత్రమే. రాముడిది శాంత స్వభావమనీ, ఎవరిజోలికీ పోయేవాడు కాడనీ, అడిగినవాళ్లకు తన దగ్గరున్నంతలో లేవనేవాడు కాడనీ, పల్లె వంచి పని చేయుటయే తెలిసినవాడనీ, చెప్పుకొన్నారు గానీ, ఇంత చులకనగా ఎవరూ చెప్పుకోలేదు.

ఎవరినిగూర్చి చెప్పుకొన్నా మంచీ చెడూ వుంటాయి బొమ్మ బొరుసుల్లాగా—పగలూ, రాత్రిలాగా, వాళ్ల వాళ్ల దురదృష్టం కానీ, అదృష్టం కానీ, ఎక్కువ మంచో, ఎక్కువ చెడ్డో లోకానికి తెలుస్తుంది. మంచి వాళ్లలో అంతా మంచి కానీ, చెడ్డవాళ్లలో అంతా చెడ్డగానీ వుండనక్కరలేదు. మంచి చెడ్డలు మనిషిమనిషికీ వెలుగునీడలు.

ఎండ తీవ్రంగా వుంది. స్టాండ్‌లో చెట్లనీడల్లో తప్ప జన సంచారంలేదు. చుట్టుప్రక్కల ఇళ్లలోంచి మనిషి బైటికి రావటంలేదు. లోనికి పోవటంలేదు. చప్టామీది రైతుల మాటల్లో రాముడి జీవితం.

'రాముడు జీతగాడు.' అయిదో ఏటే వెంకన్న దగ్గర కమతానికి కుదిరాడు. చిన్నతనంలో గొడ్లు మేపుకువచ్చేవాడు. పెద్దయాక పొలం పనులకు ఉపయోగపడుతున్నాడు.

శారీరకంగా బలంవున్నా, రాముణ్ణి మెత్తనివాడంటారు. మెత్తని స్వభావం, మెత్తని మాటలు, మెతక నడక, సిగ్గు ఒయ్యారం.

వెంకన్న తప్ప అందరూ అతన్ని ఎగతాళిగా చూస్తారు, పిలుస్తారు, పిల్లలు ఆటలు పట్టిస్తారు, పెద్దవాళ్లు పరాచికాలు పలుకుతారు. అతన్ని చూచి ఆడవాళ్లు సిగ్గుపడరు, అతనే సిగ్గు పడతాడు.

ఇదంతా చూస్తుంటే వెంకన్నకు వళ్లు మండిపోయింది: రాముడికి పెళ్లి చేస్తే తప్ప ఊళ్లోవాళ్లకి సిగ్గురాదు అనుకొన్నాడు. ఒక శుభ ముహూర్తాన వడ్లమూడిలోంచి తల్లీదండ్రి లేని పిల్లను తీసుకువచ్చి, తల్లీదండ్రీ లేని రాముడికిచ్చి పెళ్లి చేశాడు.

రెండేళ్లు కోటమ్మ ఏ పేచీ లేకుండా కాపురం చేసింది. ఇల్లూ ఇల్లాలూ కలిగారు. రాముడు చాల సంతోషంతో మెలికలు తిరిగిపోయాడు.

ఉన్నట్టుండి ఒకరోజున కోటమ్మను గొడ్డును బాదినట్లు బాదాడు రాముడు. చుట్టు ప్రక్కల అమ్మలక్కలు వచ్చి అనునయించారు. రెండురోజులు తర్వాత రాముణ్ణి వదిలేసి ఆమె వెళ్లిపోయింది.

కొందరు రాముణి అనుమానించారు. కోటి శీలం శంకించారు. ఏమయినా భార్యలేక, తిండీతిప్పలులేక, వేళాపాళాలేని అలవాట్లు వచ్చి, మళ్లీ యజమాని ఇంటి దగ్గరే చేరాడు రాముడు. ఏడాది గడిచింది.

ఎన్నోసార్లు భార్యను బ్రతిమాలి తీసుకురావాలనుకొన్నాడు అందుకూ సిగ్గే అడ్డమయింది. రాముడి హృదయం ఎరిగిన

వెంకన్న అన్నిటికీ నేనున్నానని మాటయిచ్చి, కోటిని కాపురానికి తీసుకువచ్చాడు.

పెళ్లి అయినప్పుడూ అయ్యాక లేని అందం, ఆ ఏడాదిలో కోటి శరీరమంతా కొత్తగా వికసించింది. వెంకన్న ఆలస్యంగా గమనించాడు.

రాముడికి మళ్లీ కొంపాగోడీ ఏర్పడాయి. చాల సంతోషంతో వున్నాడు. కోటిని నోరెత్తి మాట అనలేదు. చేయెత్తి కొట్టలేదు. అవధిలేని ఆనందానికి అవతల గట్టులాగా కనిపించాడు.

వెంకన్న పరిస్థితి గమనించాడు. స్వార్థం తలెత్తింది. ఊరి వెలుపలి పొగాకుబేరన్ దగ్గర పాక వేయించి రాముణి కాపలా వుంచాడు.

అప్పణ్నుంచి కోటికి స్వేచ్ఛ అధికమూ అయింది. పరిమితమూ అయింది.

'వాళ్లిద్దరికీ ఏంకావాలో చూచుకొంటూవున్నాడు వెంకన్న. ఎప్పుడూ తిండికితప్ప ఇంటికి రాడు రాముడు. ఎప్పుడూ ఇల్లు ఇడిచి వెలుపలికిరాదు కోటి.'

ఇక తర్వాత వినిపించిందంతా ఇంతకుముందే విన్న సంగతి రవికి రాముడిమీద సానుభూతి గలిగింది.

బస్సు రాలేదు.

బస్సుకేమయినా యాక్సిడెంటు అయిందేమో! ఒక బస్సు కాకపోతే రెండో బస్సు అయినా రావచ్చునే! ఏమిటో రవికి చీకాకు పెరిగిపోతూవుంది.

రవికి వసంత గుర్తుకు వచ్చింది. ఆమె ఎలా వుంటుందో! బాగానే వుండవచ్చు. ఏమయినా చూచిందాకా ఏమాటా చెప్పలేము.

ఏది ఏమయినా పెళ్లి చూపులకు వెళుతున్న యువకుడు. ఆ ఆలోచనే దర్జాగా వుంటుంది. వి. వసంత! పేరున్నంత అందంగా మనిషి ఉండవచ్చు. ఆమె అందంగా వుంటుందనుకోగానే సిగ్గు కలుగుతూవుంది. ఛీ మగాడికి సిగ్గేమిటీ!

ఆమె కెంత ఆస్తివుంది, ఎంత కట్నం వస్తుంది, కుటుంబ పరిస్థితులేమిటి, ఇటువంటి విషయాలు ఏమీ రవికి అక్కర లేదు. అవన్నీ పెద్దలు చూచుకొనే వ్యవహారాలు. ఆమె హాస్టల్లో వుంటుంది. వెళతాడు. ఎవరో అపరిచితుడైన విజిటర్‌లాగా ఆమెను చూస్తాడు, పలకరిస్తాడు. మంచి చెడ్డలు నిర్ణయించుకొంటాడు. ఏ విషయమూ ఇంట్లో చెబుతాడు. ఆ సంగతే పిల్ల తల్లిదండ్రులకు తెలుస్తుంది.

బస్సు రాలేదు.

సిగరెట్టు ముట్టించుకొని రోడ్డుమీదికి వచ్చి చూశాడు. బస్సు జాడలేదు. ఎర్రగా దుమ్ములేస్తే బస్సే అనుకొన్నాడు. కాదు మరీ! లారీని చూస్తే అకారణంగా వళ్లు మండింది.

వళ్లంతా మండుతున్నట్లుంటే కళ్లముందు వెన్నెల నడచి నట్లయింది. యువతి చాల అందంగా వుంది. ఇరవై రెండు సంవత్సరాలకంటే ఎక్కువ వయస్సుండదు. తీర్చిదిద్దినట్లున్న అవయవాలు. రవి రోడ్డుమీద నిలబడి ఆమెను చూస్తూ వుండిపోయాడు.

ఆమెను ఎక్కడో చూచినట్లు అనిపించింది. బహుశ ఎక్కడా చూచి ఉండకపోవచ్చు. తనకు కాబోయే భార్య

ఇలా ఉండాలని వూహించుకుంటూ వుండవచ్చు. వూహా లోకంలోని రూపం వాస్తవ జగతిలో కనిపించేసరికి వసంత ఇంత అందంగావుంటే చాలుననుకొన్నాడు రవి.

చప్టామీద కూర్చున్న వాళ్లలో కలకలం బయలుదేరింది.

'అదిగో!'

'విచారం లేదు!'

'పీడ విరగడవుద్దిలే అని సంతోషం!'

'ఎక్కడికో బయలుదేరింది'

'అక్కడికేనేమో!' అందరూ గలగలా నవ్వారు. ఆమె వెనుదిరిగి చూచింది. కాండ్రించి తుపుక్కున ఉమ్మివేసి వెళ్లి పోయింది. రవి గతుక్కుమన్నాడు.

తర్వాత తెలిసింది. ఆమె రాముడి భార్య! కోటి!!

రవి వెంటనే అనుకొన్నాడు. 'అయితే ఆశ్చర్యంలేదు' వాళ్లు చెప్పుకొన్నది నమ్మశక్యంగాని సంగతేమీ కాదు.

వూరవతల రోడ్డుమీద మళ్లీ ఎర్రదుమ్ము లేచింది. బస్సు రాలేదు. లారీ వచ్చింది. ఆగకుండా వెళ్లిపోయింది. ఆగితే ఎలాగో ఒప్పించి లారీలోనే గుంటూరు చేరివుండేవాడు. రాత్రయితే మంచిది కాదుగానీ పగలేం! అయినా లారీ ఆగనయినా ఆగలేదు. లారీ కాబిన్‌లో కూర్చుని, బస్సు చార్జి మాత్రం చెల్లించి ప్రయాణం చేయటం కొత్తేమీ కాదు. మామూలే!

విపరీతంగా చెమట! కర్చీఫ్‌తో తుడుచుకొన్నాడు. ఒక చోట నిలబడలేకపోతున్నాడు. కోపంగా, బాధగా, అసహ నంగా, చిరాకుగా, అటూ ఇటూ తిరుగుతూ ఉన్నాడు.

‘క్లీనర్ ది ఈవూరే!’

‘నిజమేనా? ఎక్కడ వాడిల్లు?’

‘ఈ చెరువుగట్టుమీదే! అదిగో ఆ రావిచెట్టు దగ్గర ఇల్లు! కుడిపక్క బావిదగ్గర తాటాకుల కొంప. రెండు నిట్రాళ్లది కాదు. ఒంటి నిట్రాటిది. కనిపించలా?’

‘ఆ! అవును!’

‘అదే వాడిల్లు.’

‘అహ.’

‘కోటితో పూర్వ పరిచయం కాస్తంత వున్నవాడే!’

‘ఏందీ! ఎట్టెట్టా!’

‘కాస్తేందిలే—బాగానే—మొదటిసారి రాముడు కోటిని కొట్టింది వీడి మూలానే!’

‘అట్లా జెప్పు!’

‘ఈ మధ్య వెంకన్న కథ ప్రారంభమయిం తర్వాత కోటి పతివ్రత అయింది!’

అందరూ నవ్వారు; ఆ సమయంలో చప్టామీద కూర్చున్న జనం మాటల్లో గుండెల్లో కోటీ, బస్సు తప్ప మరేమీ లేవు. కోటి ప్రస్తావనరాగానే రవి వాళ్లవైపు చూశాడు. బస్సు రాకపోతే కోటి సంభావణ. బస్సువస్తే ప్రయాణం. ఇంకొక్క గంటదాకా బస్సు రాకపోతే కోటిబ్రతుకు వీళ్ల నోళ్లలో బడి, ఎండలో రోడ్డు ప్రక్క చెట్టు క్రింద వడగాలి దెబ్బ తగిలి సొమ్మసిలిపోవలసిందే.

'క్లీనర్ బీదవాడు, పెళ్లయింది, నలుగురు పిల్లలు. పిల్లపెద్ద పెళ్లి కెదిగింది. పెళ్లి చేయాలని తొందర! డబ్బులేక అగచాట్లు!!'

చిన్నప్పణ్ణుంచీ లారీ క్లీనర్‌గా ఉన్నాడు. పెరిగి పెద్దవాడయి, సంసారం పెరిగి యాతనపడుతున్నా, ఉద్యోగం మాత్రం యథాపూర్వకంగా వుంది. ఆ మధ్య డ్రైవింగ్ లైసెన్స్ సంపాదించాడు. అయినా ప్రమోషన్ రాలేదు. ఓనర్‌కు బెంజి లారీ వస్తే, తను డ్రైవర్ అవుతాడు, జీతం పెరుగుతుంది. ఆ కలలు కనటంతోనే కాలం గడిచిపోతూ వుంది.

రెండువేలయినావుంటే కూతురు పెళ్లవుతుంది. ఓనరును అడిగాడు, లేదనే సమాధానం. డ్రైవర్‌ని అడిగాడు. 'నా దగ్గ రెక్కడుందీ?' అని జవాబు. క్లీనర్‌కు ఈ మధ్య డబ్బు ఎలా సంపాదించాలీ అనే ఆలోచన తప్ప వేరే ధ్యాసాలేదు. డబ్బుకూ మనుష్యులకూ మధ్య ఉన్న సంబంధం బాగా తెలిసి వళ్లుమండిపోయింది. జీవితంమీదే విరక్తి పుడుతూవుంది.

కోటిదగ్గర డబ్బుంది. అడిగితే లేదనకపోవచ్చు. కానీ అడగటానికి వీలులేకుండా పోయింది. వెంకన్న రాముడి గృహ యాజమాన్యం స్వీకరించిందగ్గర్నుంచి, కోటి నల్లపూస అయిపోయింది. కంటికి కనిపించటంలేదు. ఆ యింటి చాయలకు పోవటం గొడవే! పోయినవాళ్లకు ఏగతి పట్టిందో తనకు తెలుసు.

ప్రొద్దు పొడిచిందగ్గర్నుంచి, ప్రొద్దు క్రుంకేదాకా, డబ్బు అతనికి పెద్ద ప్రశ్న. ప్రొద్దు క్రుంకిందగ్గర్నుంచి ప్రొద్దు

పొడిచేలోగా అతనికివచ్చే ఆలోచనలు—తీరే మార్గం తెలియక పోయినా, అవకాశం రాకపోయినా, అనుభవం లేకపోయినా చక్కని జవాబులు.

వోనరు ఇంట్లో దొంగతనం చేయాలని క్లీనర్ అనుకోక పోలేదు. దానివల్ల ఉద్యోగానికి ప్రమాదముందని వూహు కొన్నాడు. డ్రైవర్ ఇంట్లో వీలులేదు. ఇంకెన్నెన్నో ఆలోచనలు. ఫలితం శూన్యం.

అకస్మాత్తుగా లోకంమీద కసి! ద్వేషం!! పగ!!!

క్లీనర్ జీవితంమీద రవికి కోపం వచ్చింది. సానుభూతి కలిగింది. తెనాలినుంచి చేబ్రోలుపోయే బస్సు కోడూరులో ఆగింది. ఎవరో ఇద్దరు దిగారు, నలుగురు ఎక్కారు. బస్సు వెళ్లిపోయింది. ఒకతను వూళ్లోకి వెళ్లాడు తలమీద కండువా కప్పుకొని రెండో వ్యక్తి చప్టామీద చేరాడు. అతను బుడంపాడు పోవాలి. కాబట్టి గుంటూరుపోయే బస్సు ఎక్కాలి రెండు గంటలనుంచి బస్సు ఏదీ రాలేదని తెలిసి, చాలా త్వరలో ఏదైనా బస్సు రావచ్చునని ఆశతో కూర్చున్నాడు.

అతను టీచర్ పంచె! ముతక లాల్చీ! పైన కండువా! లాల్చీ జేబుకు సిరామరక! ఎదురొమ్ముమీద లాల్చీ పట్టీకి పెన్ను పెట్టుకొన్నాడు.

అతనికీ సంఘటన కొత్త! చప్టామీద సంభాషణ అంతా విన బుద్ధి పుట్టింది. బీడీ అంటించుకొని, అరుగుమీద కూర్చు న్నాడు పై పంచ సరిజేసుకొని ధోవతి పైకి లాక్కొని, అంతా విని 'లోకం ఘోరాతి ఘోరంగా తయారయింది!' అంటూ నిట్టూర్చాడు. 'డ్రైవర్ కారణ మనుకొంటాను' అన్నాడు.

'అదేం కాదయ్యా పంతులూ! ఫోనరుగాడే అని నా అనుమానం' అన్నాడు చుట్ట కాలుస్తున్న రైతు.

'ఫోనరుకు అంత ధైర్యంవుండే అవకాశం లేదు. భయం వుంటుంది.'

'భయం—నా బొంద—వాడికి భయమేమిటి? వాడి సంగతి నీకేమీ తెలిసినట్లు లేదే—వాడూ......'

పంతులు చప్టామీద చేరి సంభాషణలోకి దిగేసరికి తీగ లాగితే డొంకంతా కదిలినట్లయింది.

'ఫోనర్ పేరు వీరన్న.' వీరన్న పుట్టేనాటికి తండ్రి గతించాడు. మూడేళ్ల వయస్సులో తల్లి చనిపోయింది. అతను పెరిగి పెద్దవాడవుతున్నకొద్దీ (ఎత్తు పెరగలేదు) పొట్టివాడికి పుట్టెడు బుద్ధులన్నట్లు (బుద్ధి చాలా ఎత్తు పెరిగింది) కో అంటే కోటి బుద్ధులు, కోటి ఆలోచనలు, అమ్మా నాన్నలు ఇచ్చిపోయింది కుంటనేలయినా వీరన్న ప్రస్తుతం కోటీశ్వరుడు.

పుట్టిన క్షణంలో దమ్మిడీ విలువచేయని వీరన్న వయస్సు వచ్చాక అంత ఆస్తిపరుడెలా అయ్యాడు అని అడిగితే, గిట్టని వాళ్లు దొంగతనం చేశాడనీ, దోపిడీలు చేశాడనీ, బేంకు చోరీలో ప్రథమ ముద్దాయి అని ఏమేమో చెబుతారు కానీ, అది నిజం కాకపోవచ్చు. ఎందువల్లనంటే అతనెప్పుడూ జైల్ ముఖం చూడలేదు.

అతనంటే ఇష్టం లేకపోయినా, కష్టంలేనివాళ్లు, పాపం స్వయం కృషితో పైకి వచ్చాడు. వస్తూ వస్తూ ఇంత పాపం కూడా తెచ్చుకొన్నాడు అంటారు. ఆ పాపం దాని వ్యవహారం ఏమిటంటే ఎవరూ ఏమీ చెప్పలేదు.

వీరన్న చేబ్రోలు పొగాకు వ్యాపారం చేశాడనీ, అయిదు పెళ్ళిళ్లు చేసుకొన్నాడనీ, గుంటూరులో పెద్ద పొగాకు కంపెనీ ఉందనీ, పది లారీలు ఉన్నాయనీ చాలామందికి తెలుసు.

పొగాకు కంపెనీలో గ్రేడింగ్ చేసే అందమైన ఆడపిల్ల అతని బారినుంచి తప్పించుకుపోలేదని ఆంతరంగికులకు మాత్రమే తెలుసు.

మొదట్లో నాటు పొగాకు వ్యాపారంచేసి కొంత నిలువచేసి, తర్వాత చిన్న పెట్టుబడితో దొర పొగాకు వ్యాపారం ప్రారంభించి, బాగా లాభాలు గడించి, పల్లెల్లో వుండే పొగాకు బేళ్లు చేరవేసుకోవటానికి గుంటూరు చేరవేయించటానికి లారీలు కొన్నాడనీ, సీజన్‌లేని సమయంలో బాడుగకు పంపుతూ ఉంటాడనీ—ఈ విధంగా ధనార్జన బాగా పెరిగి పోయిందనీ చెప్పుకొంటూవుంటారు పనివాళ్లు.

ముప్పయి ఏళ్లదాకా వీరన్న పెళ్లి చేసుకోలేదు. అప్పటికే అతని స్త్రీ కాంక్ష చాలావరకు తీరిపోయింది. అటువంటి మనిషి పెళ్లి చేసుకోటానికి కారణాలు రెండు! ఒకటి ఆస్తి రెండు ప్రతి మగవాడికీ భార్యంటూ ఒక ఆడ మనిషి వుండాలనే భావన!

వీరన్న చేసుకొన్న అయిదు పెళ్లిళ్లు—పదిహేను ఏళ్లలో—చాలా డబ్బులు తెచ్చాయి. నలుగురు భార్యలూ చనిపోతూ ఎంత ఇన్సూరెన్సు డబ్బు తెచ్చారో, వీరన్నకూ, ఇన్సూరెన్సు ఏజంట్‌కూ, ఆఫీసుకు తప్ప మరెవరికీ తెలియదు.

వీరన్న అయిదో భార్య చూలాలు. ఇంకో నెలకు అంతా సవ్యంగా వుండివున్నట్లయితే ప్రసవవేదనలో ఆమెకూడా

చనిపోయివుండేది. ఇన్స్యూరెన్స్ మొత్తం వచ్చి వుండేది. కాని మాయదారికాలం దారి తప్పిపోయింది లారీలాగా.

కామాంధుడైన వీరన్నకు నిండు చూలాలు ఎద్దులాగో, మొద్దులాగో సయ్యాసారం లేకుండా వుంది. గ్రేడింగ్ చేయిస్తుంటే ఎండకి పొగాకు చూర్ణం అయిపోతుందని, కంపెనీ కట్టేయటంతో, గ్రేడింగ్ ఆడవాళ్లు పది రోజుల్నుంచి కనిపించటం లేదు.

స్త్రీకోసం డబ్బు ఖర్చుచేయటమంత తెలివితక్కువ పని మరొకటి లేదని వీరన్న సిద్ధాంతం. ఆ సిద్ధాంతం పది రోజుల్నుంచి వీరన్నను లంఖణం చేయించింది.

నల్లగా తుమ్మ మొద్దులాగా వుండే వీరన్న ఏం చేసినా బండపనే! రెండు చేతులతో సంపాదిస్తాడు. రెండు కోళ్లను తింటాడు. రెండు బుడ్లు తాగుతాడు. ఏ ఒక్కటితోనూ తృప్తిపడడు.

బస్సు రాలేదు.

రెండున్నర గంటలనుంచి బస్సు రాలేదు. అంత ఆలస్యం సాధారణంగా ఆ రూట్‌లో ఎప్పుడూ జరగదు. ఈ బస్సులకు పోయే కాలం రాలేదు కాబోలు. రవికి ఒళ్లు మండిపోయింది. 'ఉష్ణమ్ ఉష్ణేన శీతలమ్' అని కాఫీ తాగుదామనుకొన్నాడు.

సిగరెట్టు బడ్డీలకు అవతల తాటాకు, పాక పేరు హోటల్ రవి బయలుదేరాడు. చప్టామీద కూర్చున్న పంతులు గబగబా వచ్చి రవి వెంట నడుస్తున్నాడు.

'మీరెవరు సార్!' ప్రశ్నించాడు.

రవి చెప్పాడు.

'విన్నారా ఈ ఘోరం?'

విన్నాను.

పంతులు మరేం మాట్లాడ్డం లేదు. ఇద్దరూ హొటలు ముందుకు వచ్చారు. అక్కడ ముంజలబుట్ట లున్నాయి. బస్సులు వస్తే 'వాళ్లు' ముంజలు గుంటూరులో అమ్ముకొంటారు. ముంజలవాళ్లు అవి పాడయిపోతాయనే దిగులుతో, ఎంతకీ బస్సు రాకపోవటంతో హొటల్ ముందు చింత చెట్లక్రింద చింతాకుల చిత్తులై కూర్చున్నారు. చింతాకులు రాలి ముంజల బుట్టలమీద కప్పిన మురికి బట్టలపైన పడివున్నాయి.

హొటల్ చుట్టూ మట్టిగోడలు.

పైన తాటాకు కప్పు. గోడలకు ఆనుకొని రాళ్లమీద వున్న చెక్కలు కుర్చీలుగా టేబిల్లుగా ఉపయోగపడతాయి. రాత్రి పడితే ఆ చెక్కలే మంచాలు.

వెనుకపక్క పొయ్యి అంటే కిచిన్ వుంచి, మధ్య పిట్టగోడ అడ్డంవుంది. హొటల్ ప్రొప్రయిటర్—కమ్—కాషియర్—కమ్—సర్వర్—కమ్—క్లీనర్—కమ్—కుక్ పొయ్యి ముట్టించాడు. పాకనిండా పొగ.

క్రమక్రమంగా పొగ తగ్గిపోయింది. బల్లలు కనిపించాయి. వాటిమీద ఎక్కడ కూర్చోవాలో అంతుపట్టలేదు. కాళీ గ్లాసులు కాఫీవీ, నీళ్లవీ ఉన్నాయి. గ్లాసులంటే గాజు గ్లాసులు కాదు, జర్మన్ సిల్వర్.

చెక్కలమీద నీటి తడి, కాఫీ మరకలు, పచ్చళ్ల అంటులు కాళీ ఆకులు—అంతా మహా రణరంగంలాగా వుంది. రవి

కూర్చోటానికి సంకోచిస్తున్నాడు. పంతులు కొన్ని గ్లాసులు తొలిగించి, కొంత తడి తుడిచి, కూర్చునే తావు, బ్రహ్మలాగో, విశ్వామిత్రుడిలాగో సృష్టించాడు.

పొయ్యి దగ్గర్నుంచి హొటల్ సర్వాధికారి వచ్చాడు, ఏం కావాలి సార్?' ప్రశ్నించాడు. రవి మాట్లాడలేదు. ఏముంది?' పంతులు ఎదురుప్రశ్న వేశాడు.

'హాట్ గా బజ్జీ—కొంచెం వేడిగా ఇడ్లీ!'

'ఒక ప్లేటు బజ్జీ, రెండు కాఫీ' చెప్పాడు.

'కాఫీ స్పెషలా? ఆర్డినరా?'

'మంచి కాఫీ.'

టీచర్ ఏమీ మాట్లాడలేదు. సర్వాధికారి, బజ్జీ ప్లేటు తెచ్చి బల్లమీద పెట్టాడు. నోరు వూరుతూవుంటే ప్లేటువైపు చూస్తూ 'తీసుకోండి చల్లారిపోతుంది' అన్నాడు.

'నాకు కాదు. మీరే తీసుకోండి' రవి చెప్పాడు.

'నాకా?' అని మరి మాట్లాడకుండా, మాట వరుసకయినా అబ్బే నా కెందుకు వద్దులే' అనకుండా గబగబా ప్లేటు తీసుకొన్నాడు.

రవికి ఎదురుగా ఇద్దరు కూర్చునివున్నారు. చెక్కమీద బాచి పట్టు వేసుకొని బీడీ కాలుస్తున్నాడొకాయన. రెండో వ్యక్తి కాళ్లు ఆరజాపి వున్నాడు.

'వాడు చాలా దుర్మార్గుడు. నాకు మొదటనుంచీ వాడి మీద అనుమానమే!'

'వాడెంత దుడుకుగా లారీ తోలుతాడని, అయ్యో బాబోయ్ చెప్పటానికి వీలులేదు. కోళ్లు ఎన్నో చచ్చి పోయాయట.'

'అంతేనా? మొన్నీ మధ్య వాడి లారీ క్రింద ఆవుదూడ బడి చచ్చిపోయింది.'

'వెధవ ఫూల్‌గా తాగుతాడట. వళ్లు తెలియకుండా వుంటాడు. డ్రైవింగ్ సీటులో కూర్చుంటే సింహాసనంమీద కూర్చున్నంత నిక్కు. తిక్క కుదిరిందిలే!'

డ్రైవర్ పేరు నాగులు. నిజంగా నాగుబాములాగా బారు. నిండు లారీలాగా లావు. అంతెత్తు నాగులు ఇంత పొట్టి వీరన్న దగ్గర ఎలా చేరాడో సృష్టి విలాసం అర్థంకాదు.

చిన్నప్పటినుంచీ వాళ్లకు స్నేహం. వీరన్న నాటు పొగాకు వ్యాపారంచేసే దగ్గర్నుంచి నాగులు పనివాడుగా మీదు మిక్కిలి మిత్రుడుగా వుంటున్నాడు. వీరన్న బుర్ర, నాగులు వళ్లు వాళ్లిద్దరికీ భయంలేకుండా చేశాయి.

వీరన్న వ్యాపారం అభివృద్ధి అయినకొద్దీ కల్లు దగ్గర్నుంచి ఫారిన్ విస్కీదాకా తాగుడు పెరిగింది. అదంతా అందు బాటులో వుంటే సరి, లేకపోతే సరఫరా చేసేవంతు నాగులిది. వీరన్న తాగి వదిలిపెడితే, మిగిలింది తాగటం నాగులుకు కూడా అలవాటయింది.

ఆపైన వీరన్న దొరలు తాగే బుడ్లు ఖాళీ చేస్తుంటే నాగులు నాటుసారాయి నిఖార్సుగా సేవించేవాడు. సిఫార్సు చేసేవాడు.

వీరన్న లేకుండా నాగులుకు ఆస్తిత్వంలేదు. నాగులు లేకుండా వీరన్నకు వ్యక్తిత్వం లేదు.

వీరన్న లారీలు కొన్నాక నాగులు డ్రైవర్ అయ్యాడు. ఆపైన పెళ్లి చేసుకొన్నాడు. ఫూల్‌గా తాగి తూలే భర్తను

ూచి, వీలున్నప్పుడు రుచి చూడటంతో ప్రారంభించి,
ంతో ఇంతో తాగి, కొద్దో గొప్పో జీర్ణించుకోగల ధీమంతు
ాలయింది భార్య.

భార్య శక్తిసామర్థ్యాలు బాహాటంగా గుర్తించాక నాగులు
ారాయి వ్యాపారం ప్రారంభించాడు. లారీ ఏ ట్రిప్పులో
ైనా, పొగాకో, మరేదో తోలుకువస్తూ పనిలో పనిగా
ారాయికూడా సరఫరా చేయటం నాగులు అలవాటు
చేసుకొన్నాడు. స్వామి కార్యంతోబాటు స్వకార్యంకూడా
జరుగుతూవుంది. వ్యాపారంలో మంచి రాబడేవుంది. మేడ
ట్టించాడు.

వీరన్న ఆకలివేటకు ఆయుధాలవంటి 'మందులు తెచ్చి
ఇవ్వటమే కాక, జంతువుల ఎగుమతి, దిగుమతికూడా నాగులు
ంతు అయింది'. ఆ జంతువుల్లో ఒకటో, అరో తనకూ
ఆహారమవుతూ వుండటంచేత, బాగానే ఉంది పరిస్థితి.

నాగులు నమ్మిన బంటు. వీరన్న కావాలని అడిగితే
ఎప్పుడూ అడగలేదు) తలయినా ఇస్తాడు, (ఒక విషయంలో
మినహాయింపు) ఆ పరిస్థితి రాలేదు.

కాఫీ పూర్తిచేసి, రవి బిల్లు చెల్లిస్తుంటె 'నేనిస్తాను లెండి'
అనలేదు పంతులు, ఎటో చూస్తున్నాడు. ఇద్దరూ వెలుపలికి
వచ్చారు. చీకటి కోణాలలోంచి వెలుగు లోకాలలోకి
వచ్చినట్లు 'థ్యాంక్సండి' అన్నాడు పంతులు. మరేమీ మాట్లాడ
కుండా, కళ్లతో.

అప్పుడు పరస్పరం పరిచయమయింది. పంతులుకు వడ్ల
మూడిలో ఉద్యోగం, వేసవి సెలవులకు స్కూల్ మూసి

ఇంటికి వెళుతున్నాడు, బుడంపాడు. ఇంటిదగ్గర భార్యకి నిండు నెలలు!

పొన్నూరు పోయే బస్సు గుంటూరునుంచి వచ్చింది ఆగింది. పదిహేనుమంది దిగారు. బస్సు వెళ్లిపోయింది.

గుంటూరు పోయే బస్సు రాలేదు. బస్సు దిగినవాళ్లలో కొద్దిమంది రాత్రి జరిగిన సంఘటన గురించి చెప్పుకుంటూ వెళుతున్నారు. మాటల సందర్భంలో 'రాముడు పోలీస్ స్టేషన్‌లో వున్నాడు' అని తెలిసింది.

అంతా కలకలం చెలరేగింది మళ్లీ.

'అసలా దురదృష్టవంతురాలననాలి.'

'టీచర్ అటనే.'

'కాదంటగా. చదువుకొనే అమ్మాయి అనో ఏందో ఎవరో చెప్పారే!'

'లే భర్త దగ్గరకు పోతూవుందట'

రవి అనుకొన్నాడు.

'టీచర్ అయివుంటుంది. భర్త దగ్గరకు పోతూవుండి వుంటుంది.'

*　　*　　*　　*

సాయంత్రం ఏడు. సూర్యుడస్తమించాడు. చీకటి వర్షంలాగా వస్తూవుంది. అప్పటికింకా మసక వెలుతురు. పల్లెలోంచి బయలుదేరి, ఎండి, పగుళ్లుబడి, క్రోపులు తేలి, వున్న వరి చేలల్లోంచి కాలిబాటలో యువతి, ఆమె కంటె చిన్నవాడయిన యువకుడు నడిచి వస్తున్నారు. ఇద్దరూ రోడ్డుమీాదికి వచ్చారు. గుంటూరుపోయే బస్సు ఏడున్నరకు వస్తుంది.

ఎదురు చూస్తున్నారు. సాధారణంగా సాయంకాలం బస్సు ఖాళీగా వస్తుంది. ఆమె అక్క అతను తమ్ముడు. అక్కను గుంటూరులో దిగవిడిచి రావటం కోసం వచ్చాడు. పదహారు సంవత్సరాల వయస్సు ఉండవచ్చు. ఏపుగా పెరిగిన లేత మామిడి కొమ్మలాగా వున్నాడు.

ఆమె వయస్సు ఇరవైకంటే ఎక్కువే! అచ్చుపోసిన అందం లాగుంది. అవయవాలు పరిపూర్ణతను పొందాయి. అలంకరణ వల్ల ఆకర్షణ పెరిగింది. మెడ నిటారుగా వుంది. యవ్వనం, అందం, చదువు, అభిజాత్యం అన్నీ ఆమెకే ఉన్నాయన్నంత గర్వంగా ధీమాగా తలవంచుకోవటం చేతకానట్టు, ఎరగనట్టు నిలబడివుంది.

ఆమె చేతులకు బంగారు గాజులు, రిష్టువాచి వున్నాయి. మెడలో హారం, చెవులకు వెడల్పు రింగులు వున్నాయి. తలలో పూలు, మెడలో మాంగల్యం లేవు. ఆమెలో స్త్రీత్వం లేదు. పసితనమే వుంది. పసితనం పుంజుకొంటున్న స్త్రీత్వపు బింకమే గర్వంలాగా కనబడుతూవుంది.

ఏడున్నర అయింది. దూరంగా బస్సు, సిద్ధంగా నిలబడ్డారు. బస్సు దగ్గరకు వచ్చింది. చేతు లెత్తారు, ఆగలేదు, వెళ్లి పోయింది. జనం కిటకిటలాడుతున్నారు.

తమ్ముడి ముఖంలో నిరాశ, నిస్పృహ అలముకొన్నాయి; ఆమె లెక్కా జమా లేనట్టు అలవోకగా ఎటో చూస్తూ నిలబడింది.

అప్పటికే అమావాస్య చీకటి దట్టంగా వ్యాపించింది. విలయంగా క్రమ్ముకొంది. వికారంగా నిలబడింది. వికటాట్ట

హాసం చేస్తూవుంది. పదిగజాల దూరంలో మనిషి నడి అలికిడి వినబడవచ్చు కానీ మనిషి కనబడటంలేదు.

ఎనిమిదయింది, బస్సు రాలేదు. గడియారంలో రేడియ డైల్ ఎగతాళిగా నవ్వుతూ వుంది.

తమ్ముడికి అశాంతి, చిరాకు, అసహనత, నిట్టూర్పు బసు వస్తున్న సూచనలేదు.

'ఇంటికెళదామా?' తమ్ముడు అడిగాడు.

'బస్సు వస్తుందిలేరా?' అక్క చెప్పింది.

'నీ మొండి నీకు!' తమ్ముడు గొణిగాడు.

మాటల్లోనే ఎనిమిదిన్నర! లాస్ట్ బస్సు వచ్చే టైం అయినా రెండు బస్సులు రావాలి! ఏ బస్సు అయినా కాళీగ వస్తుంది.

'ఏం ఇవ్వాళ?' తమ్ముడు. ఇంతవరకు బస్సు రాలేదేమః దానికి అర్థం.

'ఏమోరా?' అక్క. ఏమీ తెలియనితనానికి గుర్తు.

మాటల్లోనే తొమ్మిది దాటిపోయింది. తమ్ముడికి దాదాపు కోపం వచ్చింది.

'నేనుండనింక!'

'అట్లా అంటే ఎట్టారా?'

'మరి? ఈ చీకట్లో ఏం ప్రయాణం?'

'తప్పకుండా పోవాలిరా!'

'నువ్వు పో! నేనింటికి పోతాను.'

'మా బాబుకదూ! మంచివాడివి. అలా అనొద్దు బస్సు వస్తుంది, ఇద్దరం వెళదాం, కోపం వద్దు' ఆమె బ్రతిమాలింది.

'నువ్వొస్తేరా లేకపోతేలేదు. నేనింటికి పోతున్నాను' నిశ్చయంగా చెప్పాడు.

'పోరా! నీ యిష్టం. నువ్వు వచ్చినా రాకపోయినా నేను మాత్రం వెళతాను! ఏవిధంగా అయినా వెళ్లాల్సిందే! రేపు దయమే పరీక్షాయే!' ఆమె స్థిరంగా చెప్పింది.

చీకటి. చీకటికే భయం పుడుతూవుంది. ఈలకోళ్ల రుపులు! మనుష్యులు మెదలటంలేదు. కటిక చీకటి. కళ్లు డుచుకు చూచిన కానరాని చీకటి. మిణుగురు పురుగుల మిలమిలలు! ఎక్కడో నక్క వూళ! గుడ్లగూబల అరుపులు! ట్ల రాపిడి. గాలి ఈలలు! దెయ్యాల సంగీతంలాగ వుంది.

తమ్ముడి గుండె వేగంగా కొట్టుకుంటూ వుంది. ముఖం కటికంటే నల్లగా అయిపోయివుండాలి. కనిపించటంలేదు. ంటికి పోదామనుకొన్నాడు భయంతో అక్క ఏమవుతుందో ని అంతకంటె భయం! అక్కడే వుండవలసివచ్చింది. ఉండలేక తున్నాడు. ఈ దేశంలో, ఆ స్థితిలో ఏ తమ్ముడు, ఏ క్కనూ వదలిపోడు. ఇది తరిగిపోని సంపద. ఇది ఇలాగే, అనుబంధం ఈ విధంగానే, శాశ్వతంగా వుంటుంది. మిగిలేది దే! ఈ ఆప్యాయతే అనుబంధం, అనురాగం.

ఆమెలో గర్వపు భంగిమలు తొలిగిపోయాయి. అశాంతిగా ్వాస! బరువుగా కదలిక! ఆశతో ప్రతీక్ష! ముఖం ఎలా ందో తెలియదు. ఎంత నల్లగా వుండివుంటుందో అమావాస్య కే సాక్ష్యం!

పది గంటలు! రోడ్డుమీద దూరంగా వెలుతురు, ఆశగా బడ్డారు. వెలుతురు దగ్గరకు వచ్చింది. చేతులెత్తారు.

వెలుతురు తగ్గింది. బస్సు కాదు, లారీ! కాబిన్ నిండా మనుష్యులు. నలుగురు ఆడవాళ్లు! ఇద్దరు పురుషులు ఒం ఒంగి కూర్చున్నారు. లారీ నిండుగా వుంది.

గుంటూరు పోవలసిన రెండు బస్సులూ పొన్నూరులో వున్నాయి చెడిపోయి, ఇక రావు. కాళీవుంటే తీసుకపోయే వాడే డ్రైవర్. లేదు. అంతా చెప్పి వెళ్లిపోయాడు.

అక్కకేమి చేయాలో తోచలేదు. రాత్రికే గుంటూర పోక తప్పదు.

'ఇక ఇంటికి వెళదాం మరి' తమ్ముడు కోపంగా చెప్పాడు.

'వద్దురా! రాత్రికే వెళ్లాలి! ఏ లారీలోనైనా వెళదాం!'

'లారీలోనా?'

'ఆఁ! ఏం?'

'వద్దు! వాళ్లు ఎలాంటివాళ్లుంటారో?'

'ఏం భయంలేదురా! మనుష్యుల్ని నమ్మకపోతే మానుల్ని నమ్ముతామా!'

'ఏమో! వద్దు! నా మాట విను! తిరిగివెళదాం!'

'చెబుతుంటే వినాలి!' కఠినంగా చెప్పింది? ఆ కాఠిన్యానికి ఆమె గుండెలే అవిసిపోయాయి.

ఇక ఇద్దరూ ఏమీ మాట్లాడుకోలేదు. మౌనం నిలబడ్డారు. రాళ్లకంటే నిశ్శబ్దంగా వున్నారు. చెట్లే నిశ్శబ్దం లేవు.

దూరంగా లైట్లు, ఆశ! లైటువచ్చింది. చేతులెత్తార లైటు ఆగింది. లారీ! కాబిన్‌లో ముగ్గురు మగవాళ్లున్నార క్లీనర్ దిగాడు. సంభాషణ ముగిసింది.

తమ్ముడు ఎక్కి పురుషులప్రక్క కూర్చున్నాడు. కాబిన్‌లో
డంప్రక్క అక్క కూర్చుంది. కుడిప్రక్క తమ్ముడు. తమ్ముడు
డిప్రక్క ఒక వ్యక్తి! ఆ వ్యక్తి ప్రక్కన డ్రైవర్.

'నేను వెనక కూర్చుంటా' అంటూ క్లీనర్ ఆమె మెడమ
పు, చేతులవైపు చూచి వెళ్లి రైట్ అనుకొని రైట్
నగానే కిర్రుమని ధ్వనిచేస్తూ కదిలింది లారీ!'

లారీ వెళుతూవుంటే నిశ్శబ్దత చీల్చుకుపోయింది. చీకటి
శృంఖలత పెరిగిపోయింది.

* * * *

ఎండ మాడిపోతూవుంది. దూరంగా ఎర్రదుమ్ము, లారీ
ాదు, బస్సు. గుంటూరు పోయే బస్సు, బస్సును చూస్తే
న్నిధిని చూచినట్లయింది. బస్సు ఆగింది. జనం చప్టామీది
ంచి, చెట్లు క్రిందినుంచి బిలబిలలాడుతూ వచ్చారు. రోడ్డు
వలినట్లయింది. అంతలోనే రెండో బస్సు వచ్చింది. రవీ,
ంతులూ రెండో బస్సు ఎక్కారు. అంతలోనే మూడో
స్సు వచ్చింది. మూడు గంటల్నుంచి రానివి, ఒకేసారి
ూడు బస్సులు వచ్చాయి. జనం ఎక్కారు, ముంజల
ట్టలు ఎక్కాయి. బస్సులు బయలుదేరాయి. ఒకదాని
ంట మరొకటి ఆత్మీయులైన స్నేహితురాండ్రులాగా.

నారాకోడూరు దాటి ఒక మైలు వచ్చింతర్వాత బస్సులో
న్నవాళ్లు, 'అదుగో అక్కడే' అంటూ ఏమేమో చెప్పుకొం
న్నారు.

రవి యథాలాపంగా అటువైపు చూశాడు. కళ్లవెంట
ళ్లు తిరిగాయి. రాత్రి సంఘటన గురించే అందరూ చెప్పు

కొంటున్నారు. వినలేక బాధపడుతున్నాడు రవి. బస బుడంపాడులో ఆగింది. 'వస్తాను సార్' అని పంతులు దిగుతు 'ఆమె ఎలా వుందో' అని గొణుక్కున్నాడు.

'దురదృష్టవంతురాలు' అనుకొన్నాడు రవి.

* * * *

'అర్ధరాత్రి పదిన్నర గంటలకు చేబ్రోలులో ఆగింది లా డ్రైవర్, ఓనర్, క్లీనర్ లారీ దిగిపోయి, టీ తాగి, అరగంట తిరిగివచ్చారు.'

కుడిప్రక్కనుంచి ఓనర్ వీరన్న ఎక్కి తమ్ముణ్ణి దాటివచ్చి కూర్చున్నాడు. వీరన్న ప్రక్కనే డ్రైవర్ నాగులు వున్నాడు లారీ బయలుదేరింది.

వీరన్న తేపతేపకు ఆమెను ఆకలిగా చూస్తున్నాడు తమ్ముడి వళ్లు మండుతూవుంది. డ్రైవర్ మత్తులో వున్నాడు నాగులు వళ్లు తెలియటంలేదు. వీరన్నా తాగాడు. కా అంత మత్తుగాలేడు. మరోవిధంగా మత్తెక్కిపోతున్నాడు క్లీనర్ లోడ్ మీద కూర్చున్నాడు.

తమ్ముడికి ఏదో తెలియని భయం. నారాకోడూరు స్టాం లోకి లారీ రాగానే ఆపి దిగిపోదామనుకొన్నాడు. అక ఒప్పుకోదని భీతి! లారీ ఆపరేమోనని శంక!

ఆమె బింకంగా కూర్చుంది. గుండె విలవిలలాడుతూవుం రక్తంలో ఆవేగం. ఊపిరి ఆడనంత యాతన. స్టాండ్ దా సుమారు మైలు దూరం వచ్చింది లారీ! డ్రైవర్ లారీని రో తప్పించి ప్రక్కనేవున్న డొంకలోకి మళ్లించాడు.

'రోడ్డుమీద పోనీయ్' తమ్ముడు కోపంగా చెప్పాడు.

జవాబు లేదు.

'ఏయ్ లారీ తిప్పు!' ఆమె కోపంగా అరిచింది. వీరన్న
పగలబడి నవ్వుతున్నాడు.

లారీ ఆగింది.

అక్క, తమ్ముడూ ఆపద గుర్తించారు. ఎప్పుడు వచ్చాడో
క్లీనర్ ఎడంప్రక్క డోర్ తీసి, ఆమెను క్రిందికి లాగాడు.
మెళ్లో హారం తెంపుకొన్నాడు. చేతుల గాజులు లాక్కుం
టున్నాడు.

'అక్కా! వాణ్ణి తన్ను! పారిపో! ఎక్కడయిన దాక్కో!'
అంటూ ఉండగానే తమ్ముడి నోటిమీద చేయివేశాడు వీరన్న.
తమ్ముడు చాచి వీరన్నను తన్నాడు. వీరన్న తూలి నాగులు
మీద పడ్డాడు. తాగివున్న నాగులు డోర్ మీదపడి, అవి
తెరుచుకోగానే క్రింద పడ్డాడు.

తమ్ముడు ఎడంప్రక్కకు దూకాడు. క్లీనర్ ని చాచి పొత్తి
కడుపులో తన్నాడు. 'అమ్మో! అంటూ కూలబడ్డాడు క్లీనర్.'

'నువ్వు పో! పారిపో!'

'నువ్వూ రారా!'

'నువ్వు పో! వస్తాను. నువ్వు పో! పోవే! తంతాను.'

లారీకి కుడిప్రక్క పడ్డ నాగులూ, వీరన్న ఎడంప్రక్కకు
వచ్చారు. ఆమె పొలాలలోకి పారిపోతూవుంది. నాగులు ఆమె
వెంటబడ్డాడు. వీరన్న తమ్ముణ్ణి పట్టుకొన్నాడు. వాళ్లిద్దరూ
చాలసేపు పెనుగులాడారు. చివరకు వీరన్నను పడద్రోసి అక్క

దగ్గరకు పోయాడు తమ్ముడు. నాగులుతో అక్క పెనుగ
లాడుతూవుంది. తమ్ముడు నాగులు వళ్లంతా బాదాడు
అయినా పట్టువిడువలేదు. అక్కను పట్టుకొన్న నాగుల
చేతులమీద బలంగా కసిగా కొరికాడు. పట్టుతప్పింది
'పరుగెత్తు, పరుగెత్తవే' తీక్షణంగా చెప్పాడు.

'నువ్వా! రారా!'

'వస్తాను పో! ఆ దీపం చూడు. అక్కడికి పో, పో' ఆమె
పరుగెత్తింది. 'ఏమండీ! ఏమండీ! ఎవరక్కడ!'

క్లీనర్, వీరన్న లేచి నాగులుదగ్గరకు పరుగెత్తుకవచ్చారు.

డ్రైవర్, తమ్ముడు పెనుగులాడుతున్నారు. తమ్ముడు పా
పోవాలనీ, నాగులు పట్టుకోవాలనీ యత్నం. ఎవరికి వీల
కావటం లేదు.

'ఇటే పరుగెత్తింది. పట్టుకోండి పోయి' నాగులు చెప్పాడు

'ఎక్కడికి పోతుంది లే! వీడి సంగతే......' వీరన్న
తమ్ముణ్ణి పట్టుకొన్నాడు. నాగులు చాచికొట్టాడు.

'అక్కా!' అసహాయంగా తమ్ముడు అరిచాడు.

'ఏమండీ!' దీపం వైపు ఆశగా ఆమె పరుగెత్తుతూవుంది.

ముగ్గురేకమై, ఒక్కణ్ణి, పసివాణ్ణి కొడుతున్నారు.

'అక్కా! అక్కా!! అక్కా!!!'

'ఏమండీ! ఏమండీ!! ఏమండీ!!!' అక్క దీపం ఉన్న చోటి
చేరింది.

'ఎవరూ?' నులకమంచంమీద పడుకొన్న రాముడు బ
హీనుడు, దుప్పటి తొలగించుకొని లేచి ప్రశ్నించాడు.

ఆమె చెబుతూవుంది. అతడు వింటున్నాడు. అలజడి
న్నాడు. అర్థం చేసుకొన్నాడు.

'నువ్వు దాక్కో!' అని తాళాలగుత్తి బొడ్లోంచి తీసి, బేరన్
తలుపుతీసి, గొణిగినట్టుగా! 'లోపలికి పో' అని, అంతలోనే
వద్దులే, ఈ యింటిలోనే ఊపిరి బిగపట్టి దాక్కో, నీ తమ్ముడి
కేమీ భయంలేదు దాక్కో, తల్లీ!'

'అక్కా! అక్కా!! అక్కా!!! ముమ్మారు అరిచాడు.'

'వస్తున్నా!' కర్రతీసుకొని బయలుదేరాడు రాముడు.

'అమ్మా! అమ్మ!! అమ్మా!!! అ—మ్మ— ఆ—' మళ్లీ అరుపు
వినబడలేదు.

'అయిపోయింది! అయిపోయింది!' రాముడు మూలిగాడు.
కర్ర దూరంగా పారేశాడు.

ఎవరో పరుగెత్తుకువస్తున్న అలికిడి వినిపించింది. 'వస్తు
న్నారు' అనుకొన్నాడు. పైకి అన్నాడు. ఆమె పాకలోవుంది.
పాకముందు కుక్కిమంచంమీద పడుకొని దుప్పటి కప్పు
కొన్నాడు రాముడు.

వాళ్లు వచ్చారు. 'ఏయ్! ఎవరు నువ్వు?' రాముడు ఆవులిం
చాడు.

'ఎవరు నువ్వు?'

'నేనా?—ఎవరు కావాలి మీకు?'

'ఇటు ఎవరన్నా వచ్చారా?'

'లేరే! ఆఁ—ఏదో అలికిడి అయింది. బేరన్ ప్రక్క ఎవరో
పరుగెత్తినట్టున్నారు. బేరన్‌లోకి పోయారో ఏమో—బేళ్లు

న్నాయ, అమ్మో—దొంగలా—వెంకన్నగారి పొగాకు వే
ఖరీదు చేస్తుంది. దొంగలా?'

'కాదు. ఆడమనిషి.'

'ఆడమనిషా' మీ కెవరికన్నా భార్యా? పారిపోతుందా
'రాత్రి బేరన్ తాళం వేశానో లేదో!'

'చూస్తాను' క్లీనర్ వెళ్లాడు. 'తాళం తీసివుంది' పెద్దగ
అరిచాడు.'

'లోపల కదలిక.'

'ఆఁ పదండి. వెతకండి లోపల, దాక్కుని వుంటేంది!
ముగ్గురు లోపలికి పోయారు.

రాముడి తలలో మెరుపు మెరిసింది. తలుపుచెక్కలు
దగ్గరకు లాగాడు. గొళ్లెం పెట్టాడు. తృప్తిగా గాలి పీల్చు
కొన్నాడు. 'అమ్మ! అమ్మ!' లోపలికి పోయాడు. పాకలో
కిరోసిన్ దీపం వెలుతురులో ఆమె కనిపించింది. స్పృహతప్పి
పడివుంది ఎండుగడ్డిమీద. పాకలోంచి వెలుపలికి వచ్చాడు
బేరన్ తలుపుమీద గట్టిగా కొడుతున్నారు లోపల్నుంచి
చెక్కపగిలినట్లు ఓటిమోత వచ్చింది. రాముడి గుండెలో
దడదడ బయలుదేరింది. వాళ్లు వస్తారు, వచ్చేస్తారు. ఎట్లా
ఎట్లా!! ఆవేశంగా వుంది. రెండు క్షణాలు తటపటాయిం
చాడు. తననీ చంపుతారు అనుకొన్నాడు. ఎండుగడ్డి నాలుగు
పనలు వాకిలిదగ్గర పడేశాడు. కిరోసిన్ దీపం తీసుకుపోయి
ఆయిల్ గడ్డిమీద్ద పోసి, ఒత్తిగడ్డిమీద పడేశాడు. మంట
గడ్డి అంటుకొంది. వాకిలి అంటుకొంది. లోపల వేలఖరీదు

వేసే పొగాకుబేళ్లు అంటుకొన్నాయి. ఎవరు బైటకి రాలేదు. ర్రతీసుకొని వాకిట్లో నిలబడ్డాడు.

'చావండి, నల్లుల్లా చావండి. కుక్కల్లా నీచంగా చావండి. ార్యను భర్తకూ, కూతుర్ని తండ్రికీ కాకుండాచేసే స్వార్థుల్లారా చావండి. పాపాలన్నీ తలుచుకుంటూ చావండి! ావండి!!'

రాముడు విపరీతంగా నవ్వుతూ, వున్నాడు. పగలబడి వ్వుతున్నాడు. క్రూరంగా, కసిగా, ద్వేషంగా నవ్వు తున్నాడు. భయంకరంగా, భీతావహంగా, రాక్షసంగా వ్వుతున్నాడు.

నారాకోడూరునుంచి జనం వచ్చేసరికి బేరన్‌లో బూడిద ంది. నవ్వినవ్వీ స్పృహతప్పి పడిపోయిన రాముడూ, పాకలో పృహలేకుండా అక్కా, డొంకప్రక్క ప్రాణం లేకుండా, క్ష్ముడూ కనిపించారు. తెల్లవారింది.

• • • •

గుంటూరు బస్‌స్టాండులో బస్సు ఆగింది. అక్కడంతా ాత్రి జరిగిన సంఘటనను గురించే చెప్పుకొంటున్నారు. మెను హాస్పిటల్లో చేర్చారని అక్కడే విన్నాడు, రవి.

ఆమెను చూడాలనిపించి, హాస్పిటల్‌కు వెళ్లాడు. రవి పృహలేకుండా పడివున్న ఆమెను నీళ్లునిండిన కళ్లతో ాశాడు.

ఆమె మెడికల్ స్టూడెంట్. పేరు, వి. వసంత.

• • • •